## 82. స్వర్గార్హత

చిత్రకారుడైన ఓ భక్తుడు రామాయణాన్ని అందమైన బొమ్మలుగా గీసాడు. నాస్తికురాలైన ఓ రచయిత్రి రాముడ్ని దూషిస్తూ రామాయణాన్ని తనకి అర్థమైన ధోరణిలో రాసింది. వారిద్దరూ వెళ్ళే విమానానికి ఏక్సిడెంటైయింది. వారిద్దర్నీ యమభటులు ఒకేసారి యముడి ముందు ప్రవేశపెట్టారు.

రామాయణాన్ని కడు రమణీయంగా చిత్రించిన చిత్రకారుడికి స్వర్గ ప్రవేశార్హత వుందని యముడు నిర్ణయించాడు. అంతే కాదు. రామాయణాన్ని విమర్శిస్తూ రాసిన రచయిత్రి కూడా స్వర్గానికి అర్హురాలని యముడు నిర్ణయించాడు. నివ్వెర పోయిన ఆ చిత్రకారుడు యముడ్ని వెంటనే అడిగాడు.

"రాముడ్ని దూషిస్తూ కావ్యం రాసిన ఆమెని నరకానికి పంపాలి. బదులు స్వర్గానికి ఎలా అర్హత సంపాదించిందో వివరిస్తారా?"

"తప్పకుండా. ఆమె తను రాసిన కావ్యంలో అనేక వేలసార్లు రాముడి పేరు రాసి లిఖిత జపం చేసింది. రామ భక్తుడవైన నువ్వే చెప్పు. మనిషి స్వర్గానికి వెళ్ళడానికి రాముడి ఒక్క లిఖిత జపం చాలదా?"

## 83. అసలు కారణం

వర్షం పడుతున్న రోజు ఓ గృహస్థు జరూరు పని మీద చలిలో గొడుగు వేసుకుని సగం తడుస్తూ ఇంట్లోంచి బయటకి వెళ్ళాడు. తన ఎదురింటి అరుగు మీద చూరు కింద తడవకుండా కూర్చుని తాపీగా భగవద్గీతని చదువుకుంటున్న ఓ సన్యాసిని చూసి అనుకున్నాడు. 'ఎంత హాయిగా వున్నాడు? నాలా వానలో తడవాల్సిన పని లేదు. సన్యాసి సుఖి-సంసారి దుఃఖీ' అని ఇందుకే అంటారు కాబోలు.

ఆ రాత్రి ఇంటికి తిరిగి వచ్చాక గృహస్థు వేడినీళ్ళతో స్నానం చేసి, భార్య పెట్టిన వేడి వేడి అన్నం తిని, చలికి వున్ని శాలువా కప్పుకుని కిటికీ